క్లుప్తంగా

370 మందికి వైద్య పరీక్షలు

పోరుమామిళ్ల : రాజకీయాలకు అతీతంగా అందరికీ ఆధునిక వైద్యం అందించడమే జగనన్న ధ్యేయమని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం పోరుమామిళ్ల సచివాలయం–2 వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 370 మందికి పరీక్షలు చేసి వైద్యాధికారులు చికిత్సలు అందించారు. నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం బాష పాల్గొని శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను విచారించారు.

మాత శిశు సంరక్షణకు ప్రాధాన్యత

ప్రొద్దుటూరు : మాత శిశు సంరక్షణకు జగనన్న ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. పంచాయతీ పరిధిలోని అమృతానగర్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో ప్రజలకు డాక్టర్లు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షలు జయప్రదం చేయండి

పోరుమామిళ్ల : ఉపాధ్యాయులు ప్రతినెలా తమ జీతాల నుంచి మినహాయించి పీఎఫ్, ఏపీజీఎల్ఐసిలలో చేసుకున్న పొదుపు డబ్బు అవసరాల కోసం తీసుకొనేందుకు ప్రభుత్వం ఇవ్వకపోవడం దారుణమని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం స్థానిక ఎస్టీయు ప్రాంతీయ కార్యాలయంలో ఆక్రందన దీక్షల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్యారంటీలేని జీపీయస్ వద్దన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కలెక్టరేట్ వద్ద చేస్తున్న ఆక్రందన దీక్షలు జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు రమణారెడ్డి పిలుపిచ్చారు.

సీబీఐటీ విద్యార్థుల ప్రతిభ

చాపాడు : జేఎన్‌టీయూఏ విడుదల చేసిన ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సీఎస్ఈలో బి.చైతన్య శ్రీ 90.31%, జె.మమత 88.75%, ఎస్.శరణ్యరెడ్డి 86.88%, ఈసీఈలో ఏ.నాగదీప్తి 87.31%, ఎం.ప్రసన్న 86.13%, ఎస్.దివ్య 85.16%, ఈఈఈలో ఎస్.హరికృష్ణ 91.61%, ఎం.లావణ్య 88.28%, కె.మహాలక్ష్మి 87.53%, ఎం.వాసవి 87.53%, సివిల్‌లో ఎస్.షహీన్ 82.69%, మెకానికల్‌లో కె.కళ్యాణ్ బాషా 84.27% మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు సాధించిన ఫలితాల పట్ల కరస్పాండెంట్ వి.జయచంద్రారెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

బద్వేలు వాసికి డాక్టరేట్


బి.రఘునాథరెడ్డి

బద్వేలు అర్బన్ : పట్టణంలోని సురేంద్రనగర్‌లో నివసించే బి.రఘునాథరెడ్డికి శ్రీసత్య సాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మెడికల్ సైన్సెస్ (మధ్యప్రదేశ్) డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈయన సాయిల్ స్ట్రక్చర్ ఇంటరాక్షన్ ఎఫెక్ట్స్ ఆన్ పుషోవర్ ఎనాలసిస్ ఆఫ్ షార్ట్ స్పాన్ ఆర్‌సి బ్రిడ్జెస్ అనే అంశంపై ప్రొఫెసర్ అజయ్‌స్వరూప్ పర్యవేక్షణలో పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఆర్.సెలోకర్, వీసీ డాక్టర్ ముఖేష్‌తివారిలు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు.

ఘన నివాళి

ప్రొద్దుటూరు : జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జేష్టాది శారద నానమ్మ ప్రాప్తం కమలమ్మ మరణించిన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి గురువారం మండలంలోని రామాపురం గ్రామానికి వెళ్లారు. కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం కమలమ్మ కుమారుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు యాకోబ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

పుల్లయ్య స్వామి భక్తుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న పుల్లయ్య స్వామి భక్తులు

మైదుకూరు : నెల్లూరు – బళ్లారి జాతీయ రహదారి బైపాస్ నిర్మాణంలో తొలగింపునకు గురవుతున్న అవధూత పుల్లయ్య స్వామి ఆలయానికి నష్టపరిహారం చెల్లించకుండానే ఆలయాన్ని తొలగించేందుకు ప్రయత్నించడం పట్ల గురువారం పుల్లయ్య స్వామి భక్తులు నిరసన వ్యక్తం చేశారు. మైదుకూరు మున్సిపాలిటీలోని ఎల్లంపల్లె సమీపంలో మైదుకూరు – బద్వేలు రహదారిపై ఉన్న అవధూత పుల్లయ్య స్వామి ఆలయాన్ని నెల్లూరు – బళ్లారి జాతీయ రహదారి బైపాస్ నిర్మాణంలో తొలగించాల్సి ఉంది. ఇందుకు ప్రభుత్వం రూ. 2కోట్లు నష్టపరిహారం ప్రకటించింది. అయితే నష్టపరిహారం చెల్లించకుండానే ఆలయాన్ని తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టడం పట్ల భక్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆలయం వద్దకు పెద్దఎత్తున చేరుకున్న భక్తులు నష్టపరిహారం ఇచ్చాకే ఆలయాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.

పాహిమాం.. పరమేశ్వరి

దేవి శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం పలు ఆలయాల్లో అమ్మవారు పార్వతీదేవిగా, శ్రీదేవి వనవిహారిణిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. తోటోత్సవం సందర్భంగా ఆలయాలను పలు రకాల మొక్కలతో వనం వలే తీర్చిదిద్దారు. అన్ని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

–సాక్షి నెట్‌వర్క్


ప్రొద్దుటూరు కల్చరల్: రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో పండ్లు, కూరగాయలతో అలంకరణ



మైదుకూరు: అమ్మవారిశాలలో శ్రీఅన్నపూర్ణాదేవి అలంకరణ


బద్వేలు అర్బన్ : జగన్మోహిని అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు


ప్రొద్దుటూరు కల్చరల్: చెన్నకేశవస్వామి ఆలయంలో మోహిణి వనవిహారిణి


ప్రొద్దుటూరు కల్చరల్: శివాలయంలో పార్వతీదేవి


బ్రహ్మంగారిమఠం: శ్రీఈశ్వరీదేవి మఠంలో శ్రీ లలితాదేవిగా..


బ్రహ్మంగారిమఠం: అమ్మవారి శాలలో వనవిహారిణి అలంకారం


దువ్వూరు : అమ్మవారిశాలలో శ్రీదేవి అలంకారం


పోరుమామిళ్ల : రామావతార అలంకారం


మైదుకూరు: సాయిబాబా ఆలయంలో అన్నపూర్ణాదేవి


కలసపాడు : వనవిహారిణి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు


ప్రొద్దుటూరు కల్చరల్: హౌసింగ్‌బోర్డులోని పెద్దమ్మ ఆలయంలో పార్వతీదేవి


బద్వేలు అర్బన్ : తోటోత్సవంలో భాగంగా దేవతామూర్తుల ఏర్పాటు


బద్వేలు అర్బన్ : అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన మహిళలు

ప్రజారోగ్య పరిరక్షణే సీఎం జగన్ లక్ష్యం

ఖాజీపేట : ప్రజలు ఆరోగ్యవంతులై ఉంటే రాష్ట్రం బాగుంటుందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావించి జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజల చెంతకే వైద్య సేవలు తీసుకొచ్చారని మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి అన్నారు. గురువారం పత్తూరులో జరిగిన వైద్య శిబిరాన్ని నాగిరెడ్డి ప్రారంభించారు. ఎంపీపీ అబూబకర్ సిద్దిక్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, సర్పంచ్ గండం రేణుక, ఎంపీటీసీ రాముడు, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ కనపర్తి సుబ్బారెడ్డి, మున్వర్, మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు పాల్గొన్నారు.

అట్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పెసల శ్రీకాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజకటలు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మాడపూరు సచివాలయ ఆవరణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు హాజరయ్యారు. కార్యక్రమంలో మాడపూరు, కామసముద్రం సర్పంచులు శ్యామలమ్మ, ఆర్వీ సుబ్బారెడ్డి, తహసీల్దారు వెంకటరమణమ్మ, ఎంపీడీఓ సుజాతమ్మ, డాక్టర్లు జరీనా, హమీదాబేగం, హరేంద్రసింగ్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారంతో మండలంలోని నాగిశెట్టిపల్లె పంచాయతీలో ముగిసింది. నాగిశెట్టిపల్లెలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో పలువురు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనంతరెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, బద్వేల్ డివిజన్ డిప్యూటీ హెల్త్ అధికారి చంద్రహాసన్‌రెడ్డి, బి.మఠం వైద్యాధికారి మల్లేష్ పాల్గొన్నారు.

బి.కోడూరు మండలానికి ఎల్ఎస్‌పీ వరప్రసాదిని

బి.కోడూరు : మండలంలోని లోయర్ సగిలేరు ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు చెరువుల రైతులకు ఎల్ఎస్‌పీ ప్రాజెక్టు వరప్రసాదిని అని ఆర్డీఓ ఆకులవెంకటరమణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని లోయర్ సగిలేరు ప్రాజెక్టుకు సంబంధించి సుమారు రూ.3.86 కోట్లతో చేపట్టిన ఆధునీకరణ పనులు పూర్తయిన నేపథ్యంలో ఆర్డీఓ కొబ్బరికాయ కొట్టి గేట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోయర్ సగిలేరు ప్రాజెక్టు బి.కోడూరు, బి.మఠం, బద్వేలు మండలాల్లోని సుమారు 44 ఆయకట్టు చెరువుల కింద సుమారు 14 వేల ఎకరాల ఆయకట్టుకు రెండు కాలువల ద్వారా నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఎగువ ప్రాంతాలైన నల్లమల్ల ప్రాంతాల్లో కురిసిన వర్షపునీటితో ఈ ప్రాజెక్టును నింపడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో డీఈ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ దావీదు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మూల ఈశ్వర్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


లోయర్ సగిలేరు ప్రాజెక్టు వివరాలను ఆర్డీఓకు వివరిస్తున్న ఇరిగేషన్ అధికారులు

వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలు


జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వృద్ధురాలికి మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరికొట్టాలు సచివాలయానికి సంబంధించి భావనారాయణనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్లరాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు జీ.సుందర్‌రామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి, కౌన్సిలర్లు మహేష్, బిజ్జంరమణ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై.చంద్రహాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలి

బద్వేలు అర్బన్ : ప్రభుత్వాసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. బద్వేలులోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ పాత భవనాలలో రూ.20 లక్షలతో చేపట్టిన ఆధునీకరణ పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆధునీకరణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయించిందని, ఈ నిధులతో లేబర్ వార్డు, ఇతర గదులను ఆధునీకరణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంట రమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ, ప్రభుత్వాసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రాంప్రసాద్, గైనకాలజిస్టు డాక్టర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నను గెలిపించుకుందాం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎంగా గెలిపించుకుందామని, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంపై మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్యనగర్, భావనారాయణనగర్, సురేంద్రనగర్, కుమ్మరికొట్టాలు, తొట్టిగారిపల్లె, గుంతపల్లె, గాంధీనగర్, శ్రీకృష్ణదేవరాయనగర్ సచివాలయాలకు చెందిన నాయకులు, గృహసారథులు, బూత్‌కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నవంబర్ 1 నుండి ప్రారంభం కానున్న ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు వెళ్లి వివరించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, దుద్దుకూరుసత్యం, మహేష్, రవితేజ, రామ్మోహన్ పాల్గొన్నారు.

మధ్యతరగతి వారి కోసమే జగనన్న స్మార్ట్ టౌన్ షిప్

ప్రొద్దుటూరు : మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ పథకాన్ని ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు మండలంలోని ఆర్టీఓ ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 45 ఎకరాల విస్తీర్ణంలో వైఎస్సార్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జగనన్న టౌన్ షిప్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ వెంచర్‌కు సమీపంలో మార్కెట్ రేట్ సెంటు రూ.10లక్షలు ఉండగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం రూ.5లక్షలకే ఇవ్వడం జరుగుతోంది. ఐదు సెంట్లు, నాలుగు సెంట్లు, మూడు సెంట్ల విస్తీర్ణంలో మొత్తం 484 ప్లాట్లను తయారు చేశారన్నారు. నిరుపయోగ ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. వెంచర్‌లో మెయిన్ రోడ్డు 60 అడుగులు, పక్కన 40 అడుగల విస్తీర్ణంలో రోడ్లు నిర్మిస్తారని, 45 ఎకరాల్లో 5 ఎకరాలను పార్కు కోసం కేటాయించారన్నారు. ప్లాట్ల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును తిరిగి మన నియోజకవర్గ అభివృద్ధికే వెచ్చిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, గోపవరం సర్పంచ్ గద్దా మోషా, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, మాజీ సర్పంచ్ దేవీప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీపీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష వరం

ప్రొద్దుటూరు : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఇంటికి వైద్యం అందుతోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వైద్య శిబిరాన్ని సందర్శించి అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. తాను చదువుకున్న రోజుల్లో ఇదే మున్సిపల్ హైస్కూల్ అధ్వాన స్థితిలో ఉండేదన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మన బడి నాడు–నేడు పథకం ద్వారా రూ.లక్షలు మంజూరు చేసి పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు. ఇదొక్కటే గొప్ప ఉదాహరణ అని తెలిపారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.